# సంకల్ప వికల్పాలు

మధురాంతకం రాజారాం

రాణి } అక్కచెల్లెండ్రు
వాణి }

సరళ: వారి స్నేహితురాలు

తులసమ్మ: వారి మేనత్త.

(స్థలం: సుందర రామయ్యగారి మేడలో రాణి గది)

తుల: మళ్ళీ మళ్ళీ నీకు చెప్పాల్సిన అవసరంలేదు రాణీ! శుక్రవారం సాయంత్రం ఆరింటికల్లా నువ్వూ, వాణి మా యింటిదగ్గర హాజరుకావాలి.

రా: అదికాదత్తయ్యా...

తుల: కాదు గీదంటే ఒప్పుకునేమనిషినా రాణీ మీ తులసమ్మత్తయ్య! ఒకవేళ నేనూరుకున్నా మీ మామగారూరుకోరు.

రా: మామయ్య సాధారణంగా దేనికీ ఒప్పుకోడులే అత్తయ్యా! కానీ నువ్వూ అలాగే పట్టుబట్టి కూచుంటే ఎలాగ? మా పిన్ని కూతురు తెలుసుగా నీకు, విమల, అది శుక్రవారం వస్తానని జాబు వ్రాసింది. వస్తే సినిమా కెళ్ళాం అంటుందో ఏమిటో!

తుల: మరేం ఫరవాలేదులే రాణీ! విమల వస్తే దాన్ని మా యింటికి తీసుకురా. చూచి చాల రోజులయింది (లేస్తూ) మరి నే నిక వెళ్తాను రాణీ! ఈ పాటికి మీ మామయ్య ఆఫీసునుంచీ వచ్చి వుంటారు.

రా: సరే అత్తయ్యా!

తుల: మరి శుక్రవారం సాయంత్రం?

రా: రాక తప్పుతుందా అత్తయ్యా!

తుల: అదీ మంచివాళ్ళలక్షణం. వెళ్తున్నాను రాణీ! వాణి ఎక్కడుందో కనపడ్డం లేదు. తప్పకుండా రమ్మన్నానని చెప్పు. (నిష్క్రమిస్తుంది)

రా: (లోపలికి చూస్తూ) అమ్మా! అమ్మా!

వా: (తలుపుచాటునించీ వస్తూ) అమ్మ తోట్లోకి వెళ్ళింది.

రా: మనల్ని అత్తయ్య వింధుకు రమ్మంది.

వా: విన్నాను, విన్నాను. అక్కయ్యా! అత్తయ్యగారి విందు కొక నమస్కారం. నాకు వేరే పనుంది.

రా: అదేమిటే! ఆవిడ నిన్ను తీసుకునిరమ్మని మరీమరీ చెప్పి వెళ్ళింది.

వా: అవునమ్మా అక్కా! అంతా విన్నాను.

రా: మరి రానంటున్నావే!

వా: ఎలా వస్తాను! నాన్నగారు శుక్రవారం సాయంత్రం ఫస్టుషోకి రెండు టికట్లు తెచ్చియిచ్చారు. మళ్ళీ శనివారం చూడాలంటే చూడలేం అక్కయ్యా! శుక్రవారంతో ఆఖరు.

రా: ఐనా యిప్పుడేం చేయాలబ్బా!

వా: చేయడానికేముంది! విందుకు రావడానికి వీల్లేదని అత్తయ్యకొక కబురు పంపించు. హాయిగా యిద్దరమూ వెళ్ళి సినిమా చూచొద్దాం.

రా: వద్దు వాణీ! బాగుండదు. అత్తయ్య కోప్పడుతుంది.

వా: అత్తయ్య కోప్పడుతుందని సినిమాప్రోగ్రాం వదలుకుంటావా! బాగుంది. వెనుకటి కెవరో నీలాటి అమ్మాయి ఇలాగే సిరివస్తే మోకాలడ్డిందట!

రా: సినిమా పోతే పోయిందిలే వాణీ! మనం విందుకే వెళ్దాం.

సరళ: (ప్రవేశిస్తూ) ఏమిటే రాణీ! పెద్ద ప్లానులో పడ్డట్టున్నారు

## అతనికంటె ఘనుడు

అక్కడ వెతికేడు. ఎక్కడా కనబడలేదు. గడ్డిమేటిలో వుంటాడని ఎద్దుమెడలో గంటవిప్పి తనమెడలో కట్టుకుని గడ్డిమేటిచుట్టూ తిరిగేడు. "ఏమిటి ఇలా తిరుగుతూంద"ని భీముడు బుర్ర ఇవతలకి పెట్టి చూశాడు. గబుక్కున వాణ్ణి పట్టుకుని ఇవతలకు లాగేడు భీముడు.

"హారినీ..."అంటే హారినీ అనుకుని ఆడబ్బు ఇద్దరూ సమంగా పంచుకుని హాయిగా వున్నారు. అతనికంటె అతను ఘనుడు!! ★

[ఒకానొక సంస్కృత కథ ఆధారంగా]

# బొమ్మల పెళ్లి

'శ్రీ హరి'

రండమ్మ రండమ్మ రారండి! రండి!
బొమ్మలకు పెళ్ళిళ్ళు చేదాము రండి!

చెల్లాయి తెచ్చింది మల్లెపూదండ
శశిరేఖ తురిమింది తలలోన పూలు
శాంత కట్టిం దదిగో బంతిపూదండ
సీత తొడిగిందండి చెంగావి రవిక
జలజ తీసుకువచ్చె జడగంట గుత్తి
నిలువెల్ల వెల్గుతో నిండిపోయింది.

రండమ్మ రండమ్మ రారండి! రండి!
బొమ్మలకు పెళ్ళిళ్ళు చేదాము! రండి!

ముస్తాబు చేశాము పెళ్ళికూతురికి
పీటపై నున్నాడు వరుడు చూడండి
ఊదరా తమ్ముడూ! ఊదరా బూరా!
సీతమ్మ బాజాలు వాయించవమ్మ!
తుమ్మకం డెవ్వరూ పుణ్యముంటుంది!
అక్షతలు జల్లండి అమ్మలక్కల్లార!
కట్టవే కాంతక్క తాళి మెడలోన
జరిగిపోయిందమ్మ బొమ్మలకు పెళ్ళి
ముత్యాల పల్లకిలో కూర్చుండబెట్టి
ఊరేగి రండమ్మ ఊరెల్ల మీరు.

రండమ్మ రండమ్మ రారండి! రండి!
బొమ్మలకు పెళ్లిళ్లు చేదాము రండి!

## ★ సంకల్ప వికల్పాలు ★

రా: పడకేంచేస్తాం. నాన్నగారు సినిమాకని టిక్కెట్లు తెచ్చి యిచ్చారు. అత్తయ్య అదేరోజున...

వా: అదేసమయాన్నికూడా చెప్పు. విందు కాహ్వానించింది.

రా: మరి, అత్తయ్య మాట నిరాకరిస్తే ఆవిడ ఊరికే విడిచి పెట్టదు.

వా: కనిపించిన ప్రతిమనిషితోనూ, ఈకాలంపు పిల్లలు బొత్తిగా పెద్దవాళ్లని ఖాతరు చెయ్యడం లేదని, చదివీ చదివీ వాళ్లు చెడిపోతున్నారని ఉపన్యాసవర్షం కురిపించేస్తుంది.

రా: ఐతే వాణీ! నువ్వొదోవకీ వస్తున్నానన్నమాట! 'మన సినిమా ప్రోగ్రాం కాన్సిలయిన ట్టేకదూ!

వా: మరేంచేయనేఅక్కయ్యా! తులసమ్మత్త నోటికి భయపడని వారు ఈప్రపంచంలో ఎవరున్నారు గనుక!

సరళ: ఐతే టిక్కెట్లనోసారి యిలా పారేయండి నేనూ, మా అమ్మ మీపేరు చెప్పుకుని సినిమా చూచొస్తాం.

వా: ఐనా నీకింత దురాశ తగదే సరళా! 'దురాశ దుఃఖమునకు చేటు' అని వినలా!

రా: ఇందులో దురాశ ఏముంది? మనం ఎలాగూ సినిమాకి వెళ్ళడం లేదు. మరి టిక్కెట్లనేం చేసుకుంటాం? నువ్వు తీసుకెళ్లు సరళా!

వా: మరి సినిమాకి వెళ్లొచ్చి మాకు కథ చెప్పాలి సరళా! మేము నీకు అత్తయ్యగారింట్లో విందుల తాలూకు పిండివంటల్ని గురించి చెబుతాంలే మరి!

* * *

(శుక్రవారంసాయంత్రం మూడు గంటలకు అదేచోట)

వా: (లోపలికి వస్తూ) ఇంకా తల దువ్వుకోడమే పూర్తిగాకపోతే ఎలాగే అక్కయ్యా! అమ్మా నాన్నగారికోసం టిఫిన్ చేసిపెట్టి వెళ్ళమంటోంది. వంటలక్క ఈరోజు సెలవు తీసుకుందట.

రా: అయిపోయిందిలే నువ్వు వెళ్లి పౌయ్యి రాజేయ్! ఐదునిమిషాల్లో వస్తాను...అరరే, సరళ వస్తోందే!

వా: సినిమాకి వెళ్లే ఆడంబరమేమో, ఎప్పుడూ లేంది సారీ

సిల్కు ధరించేశారు అమ్మాయిగారు! రా అమ్మా సరళా! అప్పుడే సినిమాకి తయారైపోయావన్న మాట!

సర: దరిద్రుడి తలగడగను పోతే ఏం కురుస్తుందో తెలియదా వాణీ!

వా: ఎందుకు తెలియదు! వడగండ్లవాన కురుస్తుంది.

సర: అలాగే అయింది నాపని. మా అమ్మ ససేమిరా సినిమాకి వెళ్ళడానికి ఒప్పుకోలేదు. అక్కడెక్కడో గుడిలో రామాయణ కాలక్షేపమట! అదీ ఈ రాత్రితో ఆఖరు. కడపటికి యిద్దరమూ అక్కడికి వెళ్ళడానికి నిర్ణయం జరిగింది.

రా: మరి టిక్కెట్లు?

సర: ఆవిషయమే చెబుదామని వచ్చాను. టిక్కెట్లు మా నాన్నగారు తీసుకున్నారు.

రా: పోనీలే, ఆయనైనా చూచి రానీ!

సర: తొందర పడుతున్నావు రాణీ! మా నాన్నగారికీ సినిమాలకీ జన్మవిరోధం. ఆయనగారు టికెట్లను భద్రంగా ఆయన ప్రాణస్నేహితులు రామచంద్రంగారికి అప్పజెప్పారు.

రా: ఏమిటీ!

వా: సరళ నాన్నగారు టికెట్లను మన రామచంద్రం మామగారికి యిచ్చేశారన్న మాట!

రా: ఇంట్లో విందు పెట్టుకుని ఆయన సినిమాకెలా వెళ్తాడు వాణీ?

వా: అదే నాకూ తెలియడం లేదు.

(ఫోను మ్రోగుతుంది)

రా: బహుశా తులసమ్మత్తే అయివుండాలి...(ఫోనుదగ్గరికి వెళ్ళి రిసీవర్ తీసుకుంటూ) హల్లో ... ఎవరు?... రామచంద్రంమామయ్యా! ఏం మామయ్యా ? ... అత్తయ్య ఒంట్లో బాగుండడంలేదూ!.. ఈరోజు విందు లేదన్నమాట ! సరే... అలాగే!

వా: కథ అడ్డం తిరిగింది. అక్కయ్యా! తులసమ్మత్తంటే ఏమనుకున్నావో మరి! అఖండురాలు. నేను గుండెపైన చేయి వేసుకుని బల్లగుద్ది చెబుతాను. తులసమ్మత్త నిక్షేపంలా వుంటుంది. ఇదంతా వాళ్లు సినిమాకి వెళ్ళడానికి చేసుకున్న ఏర్పాటు.

సర: అంతే అయివుంటుంది.

రా: అయివుంటుం దేమిటి! చదువుకోలేదుగానీ లేకుంటే తులసమ్మత్త రాజ్యాలేలుతూ వుండవలసిన మనిషి.

వా: వాళ్లు మనల్ని బుట్టలో వేసి సినిమా చూచిరావాలనుకుంటున్నారక్కయ్యా!

రా: అదెలా కుదురుతుందో నేనూ చూస్తాను.

వా: ఏంచేస్తావు?

రా: మరేంలేదు. (ఫోనుదగ్గరికి వెళ్ళి రిసీవర్ చేతికి తీసుకుని) ఒక చిన్నచిట్కా ... వన్ సిక్సు ఫోర్ నాట్ ప్లీస్ ... హలో తులసమ్మత్తా! నేనే రాణిని! ఒంట్లో ఎలా వుందత్తయ్యా? అయ్యయ్యో! నీ వజ్రకాయానికి ఈ కష్టం రావలిసిందికాదత్తయ్యా!...మరేంపరవా లేదులే... నేనూ, వాణి వస్తుపో చూచి రావాలనుకుంటున్నాం ... ఫ్రీ ప్యాసులు దొరికాయి...ఏమిటీ...అలాగా ... (రిసీవర్ క్రిందపడవేసి) హాతోస్మి, హాతోస్మి.

వా: ఏమైందక్కయ్యా!

రా: మనం పొరబడ్డామే వాణీ!

వా: ఎందుకూ?

రా: ఎందుకేమిటి? తులసమ్మత్తకు నిజంగానే ఒంట్లో బాగున్నట్టులేదు. టికెట్లు మనకిచ్చి పంపాలనుకుందట. ఇంతలో నేను మనం అదేసినిమాకి వెళ్తున్నట్టు చెప్పానా, ఆవిడ "అయితే మీరు వెళ్ళండి. టికెట్లు నేను మా పొరుగింటి కమలమ్మగారికిచ్చి సినిమా చూచి రమ్మంటాను" అంది.

వా: ఓ మైగాడ్! కథ బెడిసికొట్టింది.

సర: రాణీ అండ్ వాణీ!మీరూ, నేనూ, మా అమ్మ, మీ తులసమ్మత్త, రామచంద్రం మామయ్య అందరమూ మూకవుమ్మడిగా దురదృష్టవంతులం. అదృష్టమంటే ఆ కమలమ్మగారిది.

వా: పోనీలే సరళా! మేమిద్దరం కూడా నీ పేరు చెప్పుకొని ఆ రామాయణసత్కాలక్షేపానికి పోజరాతాం.

(తెర)

★

మీ కుటుంబము మీరు వండే ఆహారమందలి పుష్టికరమైన పదార్థములన్నిటిని పొందుచున్నారా?

ఆహారమందలి పుష్టికరమైన పదార్థములను సరియైన వంటే పద్ధతులు ఎట్లు కాపాడగలవో తెలిపే ఉచిత కరపత్రము కొరకు వ్రాయుడు:

డాల్డా ఎడ్వయిజరీ సర్వీస్,
పోస్టుబాక్సు 353, బొంబాయి 1.

HVM. 269-722